# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం | 30 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 3





### పార్టీ బలోపేతం కోసం

# కలసి కట్టుగా పని చేయాలి

### ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ ప్రతినిధి ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలని ఖానాపూర్ నియోజవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని మారుతి హెూటల్ లో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో పీసీసీ పరిశీలకులు చంద్రశేఖర్ గౌడ్, ఆవేష్ లతో కలసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.స్థానిక ఎన్నికలలో ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని పిలుపు నిచ్చారు.నిత్యం జనంలో ఉండాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని అన్నారు.సోషల్ మీడియాలో రాష్ట్ర ప్రభుత్వంపై బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు ప్రజా ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని, దీన్ని తిప్పి కొట్టాలని అన్నారు. మనస్పర్ధలు పక్కన బేట్టి పార్టీ కోసం కష్టపడాలన్నారు.కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహర్రావు ,మాజీ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాలచారి మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు, విట్టల్ రెడ్డి రేఖా నాయక్ నారాయణరావు పటేల్ మాజీ మున్సిపల్ చైర్మన్లు అంకం రాజేందర్ రాజుర సత్యం ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ లు పడగల భూమన్న మాజీద్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను

# దెబ్బతీస్తుంది



### ఆత్రం సుగుణక్క

**జైనూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచణలను ముందుకు తీసుకుపోయేది కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రమేనని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్

..మిగతా 2లో



### తాగునీటి కోసం రోడ్డుపై

# మహిళల ఆందోళన

నార్నూర్ ఏప్రిల్29(ప్రజా జ్యోతి) మండలంలోని జోరు గం గ్రామపంచాయతీలోని మత్రుతాండ వారం రోజుల నుండి నీరు రాకపోవడంతో ఆ వాడకు చెందిన మహిళలు మంగళవారం రోడ్డుపై ఖాళీ బిందెలతో రోడ్డు పై ఆందోళన చేపట్టారు.ప్రభుత్వం కోట్లకు కోట్లు నిధులు వెచ్చించి ఇంటింటా నీరు సరఫరా చేయాలని ఆదేశించిన భగీరథ నీటి ఇప్పటి వరకు నీరు సరిగా వచ్చిన దాఖలు మంచినీళ్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నామని అధికారులు పట్టించుకోవడం లేదన్నారు మంచినీటి కోసం రాత్రి పగలు వేచుంటున్నామన్నారు బోర్లు పనిచేయడం లేదన్నారు .ఇప్పటి కైన ప్రజాప్రతినిధులు అదికారులు నీటి సమస్యలను గ్రామపంచాయతీ అందిస్తున్న నీటి ట్యాంక్ ధర మంచినీటి సరిపోవడం లేదన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి సమస్య పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు



### ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక

# నిజమైన లబ్ధిదారులతోనే ఎంపిక చేయాలి

### ఖానాపూర్ కడం పెంబి దాస్తురాబాద్ మండలాల ఇందిరమ్మ కమీటిలతో ఎంఎల్ఎ బొజ్జు పటేల్ వెల్లడి



ఖానాపూర్ ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి) కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం ఇందిరమ్మ ఇళ్ల పథకం అన్నారు నిజమైన లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ స్పష్టం చేశారు మంగళవారం

..మిగతా 2లో



## శ్రీహరి సేవలు చిరస్మరణీయం

**మందమర్రి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణం లోనీ కమ్యూనిటీ హాల్ వేదికగా మంగళవారం లింగన్నపేట శ్రీహరి విజయ దంపతులను సింగరేణి అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, మాజీ కార్మికులు, కాంట్రాక్టర్లు ఘనంగా సన్మానించారు. సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ సీనియర్ సూపర్ వైజర్గా విధులు నిర్వహించిన లింగన్నపేట శ్రీహరి మంగళవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సింగరేణిలో ఇరువై ఐదు సంవత్సరాల పాటు శ్రీహరి అందించిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. నూతన ఉద్యోగాలకు విధి నిర్వహణలో స్నేహపూర్వకంగా సలహాలు సూచలు చేస్తూ వారి హృదయాలను గెలుచుకున్నారని అన్నారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ప్రతి కార్యక్రమంలో రాత్రింబవళ్ళు పనిచేసిన శ్రీహరి ఓర్పు నేర్పు ఆదర్శప్రాయం అని శ్రీహరి విజయ దంపతులు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. అనంతరం శ్రీహరి విజయ దంపతులు మాట్లాడుతూ మంథని ప్రాంతంలో పుట్టి పెరిగినట్లు చదువుకున్న సమయంలో స్నేహితులతో ఉండే అనుబంధం కన్న ఉద్యోగంలో చేరిన తర్వాత కోల్ బెల్ట్ ప్రజలు కార్మికులు ఉద్యోగాలతో విడదీయరాని అనుబంధం లభించిందని అన్నారు.

## చెస్ ఎంపిక పోటీలు

**ంందమర్రి, ఏప్రిల్ 29 (ప్రజాజ్యోతి):** మందమర్రి చదరంగం పోటీలను పట్టణంలోనీ బుడుద గూడెం లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ నిర్వహిస్తున్నట్లు దామెర్ల సిద్దయ్య, ఈగ కనకయ్య, కృష్ణ చైతన్యలు ప్రకటన ద్వారా తెలిపారు. మంచిర్యాల జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ ,7,9 రాష్ట్ర స్థాయి ఎంపికతో పాటు అండర్ పదిహేను బాలబాలికలకు చెస్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగం పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు 10-05-2025 హైదరాబాద్ ఎల్.బి స్టేడియంలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. టోర్నమెంట్ పాల్గొనే క్రీడాకారులు 03-05-2025 సాయంత్రం లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కే.కుమార్, మెంద్రపు రవీందర్ 8978146456 సంప్రదించ గలరు.

## ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక నిజమైన లబ్ధిదారులతోనే ఎంపిక చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**

సాయంత్రంనుండి రాత్రి వరకు స్థానిక క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ మండలాలకు చెందిన ఇందిరమ్మ కమిటీలతో వ్యక్తిగతంగా చర్చించారు రాజకీయాలకు పైరవీలకు అతీతంగా నిరుపేదలైన ఇల్లులేని వ్యక్తుల్లే కె మొదటి ప్రాధాన్య ఇవ్వాలని అన్నారు గత కాంగ్రెస్ ప్రభుత్వం కీర్తిశేషులు కొట్నాక్ భీమ్రావు మంత్రి ఆధ్వర్యంలో నిర్మాణమైన ఇందిరమ్మ కాలనీలు ఈ నాలుగు మండలాల్లో ఇప్పటికీ నిదర్శనం గా ఉన్నాయని గుర్తు చేశారు గత ప్రభుత్వాల్లో నిరుపేదల పేరా జాబితాలు తయారుచేసి బిల్లులు లేకుండా సంఘటన వెలికి వస్తున్నాయని దీంతో ప్రస్తుతం జాబితాలో ఉన్న నిజమైన నిరుపేదలకు గతంలోనే ఇల్లు కేటాయించినట్లు రావడం దురదృష్టకరమన్నారు పేదల పొట్టలు కొట్టి బిల్లులు లేపుకున్న వారిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తామన్నారు ఇందిరమ్మ కమిటీ సభ్యులైన వారి కుటుంబ సభ్యులకు ఇళ్లను కేటాయించుకోరాదని ఆదేశించారు అవినీతి బంధుప్రీతి పైరవీలకు పాల్పడితే సొంత పార్టీ వ్యక్తినైనా సహించేది లేదని ఎమ్మెల్యే నిరు మోహమాటకంగ ఇందిరమ్మ కమిటీలతో అన్నట్లు తెలిసింది.

# కేంద్ర ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీస్తుంది

**మొదటి పేజీ తరువాయి...**

పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క అన్నారు. 134వ అంబేద్కర్ జయంతి సందర్భంగా జైనూర్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సుగుణక్క పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం ..దేశ అభివృద్ధి కోసం, బీద బడుగు వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు. ఆయన రూపొందించిన రాజ్యాంగం ప్రకారమే ఈరోజు మనం స్వేచ్ఛగా బతకగలుగుతున్నామని చెప్పారు. ఇటువంటి పరిస్థితుల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరిచేలా వ్యాఖ్యానాలు చేసిన విషయాన్ని సుగుణక్క ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల వ్యవస్థను కూడా రద్దు చేసేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ వాదులు అంబేద్కర్ భావాలను ముందుకు తీసుకు వెళుతున్నారు



అన్నారు. ఇందులో భాగంగానే గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామ గ్రామాన అంబేద్కర్ జయంతి వేడుకలను కన్నుల పండుగ నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం పట్ల నిర్వాహకులను సుగుణక్క అభినందించారు. ఈ సమావేశంలో అంబేద్కర్ జయంతి అసోసియేషన్ అధ్యక్షులు బాబాసాహెబ్ కంబ్లె,జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ ముఖిత్, భరత్ వాగ్మారె, మాజీ గ్రంథాలయం చైర్మన్ కనక యాదవ్ రావ్, కొడప హన్ను పటేల్, జంగు బాబు,జైనూర్, సిర్పూర్ (%ఖ%),లింగాపూర్ మండలం నాయకులు, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామీణులు క్రీడాకారులు జిల్లా రాష్ట్రస్థాయి రాణించాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు




**వాంకిడి, ఏప్రిల్29( ప్రజా జ్యోతి)** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని గ్రామం యువత క్రీడలపై దృష్టి సారించి, జిల్లా, రాష్ట్రస్థాయిలో పాల్గొనాలని లంజన్ వీర కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాదరావు అన్నారు. మంగళవారం రోజు మహాత్మ జ్యోతిబాపూలే యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల బహుమతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మొదటి బహుమతి గెలిచిన ఎడవల్లి జట్టుకు రూపాయలు 20222 రెండో బహుమతి లంజని వీర జట్టు 10222 రూపాయలు అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు చదువుతోపాటు, క్రీడలపై మక్కువ చూపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ గుర్నులే, ఎస్సై ప్రశాంత్, అఖిల భారత మాలి మహా సంఘం జిల్లా అధ్యక్షులు మెంగజీ గున్నులే, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మండోకర్



అనిల్, యూత్ అధ్యక్షులు దుర్గం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు జాబోరే గణేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ దాదాజీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్, నగా భూషణ్, సెండే హనుమంతు, కృష్ణ,మాజీ ఉప సర్పంచ్ గ్రామ పటేల్ దివాకర్, బెండరే ,మల్లయ్య,పాండు ,నిర్వాహకులు గుర్నులే విటల్ , బండారి శ్రీహరి, వడై రామచందర్, బెండరి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



## వివాహ విందు కార్యక్రమంలో పాల్గొన్న గజానంద్ నాయక్

కీ.శే. రాథోడ్ శేశారావ్ సుభద్ర బాయి దంపతుల కుమారుడు, పెసా చైర్మన్ సికిందర్ రాథోడ్, అమరేందర్ రాథోడ్ లా తమ్ముడు రాథోడ్ మిథున్ టీలా(వివాహ విందు) కార్యక్రమంలో సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. ఈ నూతన వరుడిని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తమ్,పంచాయతీ రాజ్ %ణజు% ఆడే ధర్మేందర్,మాజీ జెడ్పిటిసి హేమలత బిరుజు లాల్,మాజీ ఉపసర్పంచ్ చౌహాన్ మహేందర్, రాథోడ్ దత్తరాం,మాజీ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ చౌహాన్ బిక్కు, జాదవ్ బాలాజీ, రాథోడ్ మోహన్, బానోత్ ప్రణీత సుర్ సింగ్, మడావి మాన్కు, యశ్వంత్ రావ్ చౌహన్, డైరెక్టర్ దుర్గే కాంతారావ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేవరావ్ లోఖండే, %ఃణూ% చైర్మన్ దిగంబర్ ఆడే,హరిచంద్ టీచర్, చౌహాన్ ప్రేమ్ సెట్, మోడల్ స్కూల్ మాజీ చైర్మన్ రాథోడ్ సుభాష్ రాథోడ్, రికార్డ్ అసిస్టెంట్ జిల్లాపల్లి రమేష్, హెల్త్ సూపర్ వైజర్ సంజయ్ ఆడే, ప్రకాష్ చౌహన్, గజేందర్ రాథోడ్,బిఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ ఖాసిం,పవార్ దయారాం, చంద్రశేఖర్ లోఖండే,%ు+ుఖీ% జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ చౌహాన్,%దీ=ూ% టౌన్ ప్రెసిడెంట్ ఫెరోజ్ హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు సుల్తాన్ ఖాన్, సదర్ హసన్ ఖాన్, మహమ్మద్ ఖురేషి, దేవిదాస్ చౌహాన్, అనిల్ నాయక్, జాదవ్ మాణిక్ రావు మరియు కుటుంబ సభ్యులు బంధు మిత్రులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యమా నీ చిరునామా ఎక్కడ

**డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్త చెదారం...**

**దోమల బాధతో ఆస్పత్రి పాలవుతున్న పిల్లలు**

**పట్టించుకోని గ్రామపంచాయతీ సిబ్బంది**

**వాంకిడి, ఏప్రిల్29( ప్రజాజ్యోతి)** మండల కేంద్రంలోని రామ్ నగర్, అర్జిగూడ, పోచమ్మ బస్తి, ఇంద్రనగర్, వాడలలో పారిశుద్ధ్య పనులు చేపట్టక డ్రైనేజీ కాలువలలో చెత్తాచెదారం చేరి , దుర్వాసనతో, దోమల బాధతో , జ్వరాలతో చిన్నపిల్లలు ఆస్పత్రిపాలవుతున్నారు. గ్రామపంచాయతీ సెక్రెటరీ చరవాణి ద్వారా పదే పదే తెలియజేసిన, కనీసం స్పందించకపోవడం విడ్డూరం, మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఇలాంటి పరిస్థితి ఉంటే , 28 గ్రామపంచాయతీలో ఎలాంటి పరిస్థితి ఉంటదో గమనించగలరు, ఇప్పటికైనా సంబంధిత పై అధికారులు స్పందించి, డ్రైనేజీలో పూడిక పోయిన చెత్త చెదరని, తొలగించి, పారిశుద్ధ పనులను చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.





రాజేందర్ లోకండే మా వాడలో గత నెల రోజుల నుండి పారిశుద్ధ్య పనులు చేపడతాలేరు, గ్రామ పంచాయతీ సిబ్బందికి ఎన్నోసార్లు తెలియజేసిన నిమ్మకు నీరెట్టినట్టు వ్యవహరిస్తున్నారు తప్ప, పారిశుద్ధ పనులు చేపడతాలేరు, డ్రైనేజీలో చిత్తాచెదారం, మురికి నీరు, దుర్వాసనతో, చిన్నపిల్లలు జ్వరాలతో ఆస్పత్రి పాలవుతున్నారు,



బి ఆర్ ఎస్ వాంకిడి మండల అధ్యక్షులు డాక్టర్ అజయ్ కుమార్. పారిశుద్ధ్య పనులపై ఎంపీడీవో, ఎంపీ ఓ, సెక్రెటరీలకు, తెలియజేసిన, ఎక్కడి గొంగడి అక్కడే చందంగా మారింది తప్ప, మండలంలోని ఏ గ్రామంలో కూడా పారిశుద్ధ పారిశుద్ధ పనులు చేపట్టలేరని , 28 గ్రామ పంచాయతీల ప్రజలు నా దృష్టికి తెలియజేసిన, పై అధికారుల దృష్టికి నేను తెలియజేసిన, నిర్లక్ష్యంగా వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం వాడుతున్నారు, ఇప్పటికైనా పై అధికారులు స్పందించి ప్రతి గ్రామపంచాయతీలో నిత్యం పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరుతున్నాను..



దీకొండ మహేష్ బంబారా గ్రామస్తుడు మా గ్రామంలో రెగ్యులర్ సెక్యూరిటీ లేక , ఇన్చార్జి సెక్రెటరీ గ్రామపంచాయతీ నడుస్తుంది, మా ఇన్చార్జి సెక్రెటరీ తూ తూ మంత్రంగా వారానికి రెండు రోజులు గ్రామ పంచాయతీకి రావడం తప్ప, పారిశుద్ధ్య పనులపై ఎలాంటి శ్రద్ధ తీసుకపోవడంతో, నెలల తరబడి డ్రైనేజీలలో మురికి నీరు చేరి, దోమలతో, బాధపడుతున్నాం, గ్రామపంచాయతీ సిబ్బందికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకునే నాధుడు లేడు.. ఇప్పటికైనా సమ్మతిత పై అధికారులు స్పందించి బాంబర ఆ గ్రామంలో పారిశుద్ధ పనులు చేపట్టాలని. కోరుతున్నాము.

## మౌలిక వసతులు కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్**



**జైనూర్, ఏప్రిల్ 29 (ప్రజా జ్యోతి)** ఆదివాసీల ఆరాధ్య దేవతలు కొలువుదీరిన పుణ్యక్షేత్రలో భక్తుల సౌకర్యార్థం మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ అన్నారు.మంగళవారం మండలంలోని పోచంలొద్ది గ్రామ పంచాయతీ పరిధిలో గల దేవుగూడ గ్రామంలో కొలువుదీరిన నాగ్బిడియా మెస్రం వంశీయుల ఆరాధ్య దైవం పెద్ద దేవుడి సన్నిధిలో షేడ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ విశ్వనాథ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధి తో పాటు సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తోందని అన్నారు.ఆలయాల్లో మౌలిక వసతులు కల్పించడానికి నిధులు విడుదలకు ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.దైవదర్శనం కోసం వచ్చిన భక్తులు సేద తీరేందుకు షేడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఇటీవల గ్రామస్థులు మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు గారికి దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించి షేడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారాని ఆయన గుర్తు చేశారు.కాగా షేడ్ నిర్మాణ పనులు ప్రారంభించడం తో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చిర్లె లక్ష్మణ్, మాజీ సర్పంచ్ మెస్రం గోవింద్ రావు,నాయకులు మెస్రం అంబాజీ, మెస్రం దౌలత్, గ్రామ పెద్దలు పాల్గొనారు.

## భాదితుడికి ఆర్థిక సాయం



**ప్రజాజ్యోతి ఏప్రిల్ 29(చెన్నూరు)** ఇటీవలే కూలీకి వెళ్ళి ప్రమాదవశాత్తు మామిడి చెట్టుపై నుండి పడి గాయపడిన సలేంద్రపు వంశీ కుటుంబ సభ్యులకు చెన్నూర్ పట్టణ కాంగ్రెస్ నాయకుడు పాతర్ల నాగరాజు మంగళవారం రోజున 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, వృత్తి రిత్యా కూలీ చేసుకునే వంశీ కొద్ది రోజుల క్రితం మామిడి కాయలు కోసేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి పడగా, అతని వెన్నుపూసకు గాయమవగా వైద్యానికి దాదాపు 4లక్షల వరకూ ఖర్చు అయిందని, అతను కోలుకోవడానికి మరో రెండు లక్షల వరకూ ఖర్చు రావచ్చని, నిరుపేదలైన వంశీ కుటుంబ పరిస్థితి తెలుసుకొని తనవంతుగా సాయం అందించానని ఆయన తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వంశీ కుటుంబానికి ప్రతీ ఒక్కరూ తోచిన సాయం చేయాలని, 6300447856 నెంబరుకు ఫోన్ పే చేసి వంశీ కుటుంబాన్ని ఆదుకోవాలని నాగరాజు కోరారు.

## పోగొట్టుకున్న ఫోన్లు అప్పగింత



**ప్రజాజ్యోతి ఏప్రిల్ 29(చెన్నూరు)** గత కొద్ది రోజుల క్రితం పోగొట్టుకున్న 5ఫోన్లను సీఈఐఆర్ సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకుని భాదితులకు చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ రావ్ అప్పగించారు. ఫోన్లు పోగొట్టుకున్న భాదితులు ఆందోళన చెందకుండా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ నందు పిర్యాదు చేయాలని, ఎవరికైనా ఫోన్లు దొరికినట్లయితే భాధ్యతగా ఫోను తీసుకువచ్చి సమీప పోలీస్ స్టేషన్లో ఇవ్వాలని ఆయన సూచించారు. అనంతరం మొబైల్ ఫోన్లకు పట్టుకోవడంలో సహకరించిన రైటర్ జీవన్ రావ్, గన్ మెన్ జయకృష్ణ, హోం గార్డ్ ఖదీర్ లను సీఐ దేవేందర్ రావు అభినందించారు.